→ LBRCE Students Selected for National Yoga Champion





23/9/2017 Hans India.

## LBRCE students selected for national yoga champ

Vijayawada: Students of LBRCE have been selected to represent All India University Yoga Championship, which is to be held in KIIT University, Bhubaneswar between October 1 and 4. V Prathapa Reddy and CH Geetha displayed their skills during the selections which were held at JNTU, Kakinada on September 21.

LAKIREDDY BALIREDDY COLLEGE OF ENGG
LIBRARY

ఆంధ్రప్రభ

## ఆల్ ఇండియా యూనివర్శిటీ పోటీలకు ఇంజనీరింగ్ విద్యార్థులు

మైలవరం, సెప్టెంబర్ 22 (ఇఎన్ఎస్): స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు వి.ప్రతాపరెడ్డి, సి.హెచ్.గీత అక్టోబర్ 1 నుండి 4 వరకు కె.ఐ.ఐ.టి యూనివర్సిటీ, భువనేశ్వర్‌లో జరుగు ఆల్ ఇండియా యూనివర్సిటీ యోగా ఛాంపియన్‌షిప్ పోటీలకు అర్హత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు తెలిపారు. వీరు కాకినాడలోని జెఎన్‌టి యూనివర్సిటీలో నిర్వహించిన ఎంపికల్లో ఉత్తమ ప్రతిభ కనబరచినట్లు యోగా ట్రైనర్ రామ లింగేశ్వరరావు తెలిపారు.

ఎంపికైన విద్యార్థులతో కళాశాల ప్రిన్సిపాల్ అప్పారావు

ఆంధ్రభూమి

ఆలిండియా యోగా ఛాంపియన్‌షిప్‌కు

## ఎల్బీఆర్సీఇ విద్యార్థులు

మైలవరం, సెప్టెంబర్ 22: ఆల్ ఇండియా యోగా ఛాంపియన్ షిప్ పోటీలకు స్థానిక ఎల్బీఆర్సీఇ విద్యార్థులు ఇరువురు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె అప్పారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కాకినాడ జెఎన్‌టీయులో జరిగిన సెలక్షన్స్‌లో తమ కళాశాలలో ఈఈఈ చదువుతున్న వి ప్రతాప్‌రెడ్డి, సీహెచ్ గీతలను ఆల్ ఇండియా పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. అక్టోబర్ 1నుండి ఒరిస్సా రాష్ట్రం, భువనేశ్వర్‌లోని కిట్ యూనివర్శిటీలో జరగబోయే ఆల్ ఇండియా పోటీలలో వీరు పాల్గొంటారని వెల్లడించారు. ఎంపికైన విద్యార్థులతో పాటు వీరికి శిక్షణ ఇచ్చిన యోగా గురువు రామలింగేశ్వరరావును ప్రెసిడెంట్ జి శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ కె అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి, ఇన్‌ఫ్రా డైరెక్టర్ కె తిమ్మారెడ్డి, ఫైనాన్స్ మేనేజర్ కాశిరెడ్డి, సిబ్బంది అభినందించారు.

ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్

ఈనాడు

## ఇద్దరు విద్యార్థుల ఎంపిక

మైలవరం, న్యూస్‌టుడే: ఆల్ ఇండియా యూనివర్శిటీ యోగా ఛాంపియన్‌షిప్‌కు తమ కళాశాల విద్యార్థులు ఇద్దరు ఎంపికైనట్లు మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కె.అప్పారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈఈఈ నాలుగో సంవత్సర విద్యార్థి వి.ప్రతాపరెడ్డి, మూడో సంవత్సర విద్యార్థిని సీహెచ్ గీత కాకినాడ జేఎన్‌టీయూలో నిర్వహించిన పరీక్ష ద్వారా ఎంపికైనట్లు పేర్కొన్నారు. అక్టోబరు 1 నుంచి 4వ తేదీ వరకు భువనేశ్వర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్